APTEL /25/A2860

E వార్త NEWS

# సీమ వార్త

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సీమ వార్త తెలుగు దినపత్రిక ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా బ్యూరో ఇన్చార్జులు స్టాఫ్ రిపోర్టర్లు ఆర్సి ఇన్చార్జిలు వెంటనే కావలెను అర్హత కనీసం డిగ్రీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

వివరాలకు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్ బీరె ఈశ్వరయ్య

9490860881

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 182 | పేజీలు : 4 | బుధవారం 8 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!


- రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే
- దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం
- బంగాల్, అసోం, త్రిపురల్లో చొరబాటుదారులు పెరిగేందుకు కాంగ్రెస్ సహకారం
- బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్లను పంపించేస్తాం
- స్పష్టం చేసిన అమిత్ షా

2

## రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు

# ఎస్ఐపీబీ ఆమోదం

- క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలి
- ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలి



2

**అమరావతి**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం - మిగతా3లో

## రుషికొండ భవనాల వినియోగంపై

# సబ్ కమిటీ నివేదిక సిద్ధం



- సీఎం ఆదేశాల మేరకు తుది నిర్ణయం
- సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో రుషికొండ భవనాల వినియోగంపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ప్యాలెస్‌ను ప్రజల సందర్శనతో పాటు, ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు

**అమరావతి**

విశాఖ రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను ఎలా ఉపయోగంలోకి తేవాలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం మరోసారి చర్చలు జరిపింది. రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ అధ్యయన తుది నివేదిక సిద్ధం చేసింది. సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో సబ్ కమిటీ 5వ సారి భేటీ అయింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా వీరాంజనేయస్వామి వర్చువల్‌గా భేటీకి హాజరయ్యారు. గత 4 భేటీల్లో తీసుకున్న - మిగతా3లో



## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు

- తీవ్ర పరుష పదజాలంతో?!
- రేవంత్ రెడ్డికి కేరళ సీఎం విజయన్ కౌంటర్
- సీఎం హోదాలో అలా మాట్లాడొచ్చా అని విజయన్ ప్రశ్న

2

## బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

- పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని రాజ్‌నాథ్ ఎద్దేవా
- రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్
- "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు

2



## జల సంరక్షణకు ప్రజల్లోనూ

# చైతన్యం కలిగించాలి

- 100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం
- భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి**

జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై మంగళవారం కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో నిర్వహించిన వర్క్ షాపులో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నీరు ఎక్కడుంటే అక్కడ అభివద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో - మిగతా3లో



## స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు

- అవసరమైతే రద్దు చేస్తాం?
- స్లీపర్ బస్సులు రద్దు చేయాలని కేంద్రానికి లేఖ
- జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్‌గన్‌ల కోసం రూ.40 కోట్లు
- 300 కి.మీ దాటితే ఇద్దరు డ్రైవర్లు

3

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు



- మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించింది
- సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడంతో 32 లక్షల పేర్లను తిరిగి జాబితాలో చేర్చింది
- బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు

2



## మతవిశ్వాసం న్యాయ సమీక్షకు అతీతం

- శబరిమలలో మహిళలపై ఆంక్షలను సమర్థించిన కేంద్రం
- శబరిమలలో రుతుస్రావం అయ్యే వయసు గల మహిళల ప్రవేశంపై ఆంక్షలను సమర్థించిన కేంద్ర ప్రభుత్వం
- ఈ మేరకు సుప్రీంకోర్టును తమ వైఖరిని వెల్లడించిన సర్కార్

2



## కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం
- కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న జరగనున్న పోలింగ్
- మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు
- ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది

2

# బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్?కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్?పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి." ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్? రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్?నాథ్? ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.



**కేంద్రంపై టీఎంసీ ఫైర్?**

మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది. ఎన్నికల సభలో మాట్లాడిన ఎంపీ అభిషేక్ బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "56 అంగుళాల ఛాతీ గల ప్రధానమంత్రి, ఆయన హోం మంత్రి ఓట్ల ప్రచారంలో ఎంతగా మునిగిపోయారంటే బంగాల్‌పై జరుగుతున్న ప్రత్యక్ష దురాక్రమణ బెదిరింపులకు స్పందించడానికి వారికి సమయం లేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించారు. అయినా భారత యూనియన్‌లోని ఒక రాష్ట్రంపై, సార్వభౌమాధికారంపై జరిగిన ఈ ఘోరమైన దాడిని ఖండించే ధైర్యాన్ని నరేంద్ర మోదీకీ, అమిత్ షా గానీ లేదు. వారికి బంగాల్ ప్రజల ప్రాణాలు ఏమాత్రం లెక్కలేనట్టుగా ఉన్నాయి. వీరిద్దరు చాలా పిరికివాళ్లు. వారికి కనీసం కొద్దిపాటి ధైర్యం ఉన్నా, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్‌కు, భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి. నరేంద్ర మోదీకి ఆ ధైర్యం ఉందా? అమిత్ షాకు ఆ ధైర్యం ఉందా? రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ ధైర్యం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

**పాకిస్థాన్ రక్షణ మంత్రి పిచ్చి ప్రేలాపనలు**

కాగా కొద్ది రోజుల క్రితం భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరుపారేసుకున్నారు. భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పిచ్చి ప్రేలాపనలు చేశారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. అయితే, తన వాదనలకు బలం చేకూర్చేలా ఖవాజా, ఎటువంటి ఆధారాలూ ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై ఖవాజా ఇప్పటికే తన అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం ఘటన జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తమపై జరిగే దాడులను తిప్పికొడతామని ఖవాజా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు.

# చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!

అసోం ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోంను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబాటుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం."



**చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!**

'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్? అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటుదారుల జోన్‌గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటుదారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ-ఎన్?డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్?, జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్? షా అన్నారు.

**మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం**

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్‌ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్?, విక్రమ్ సారాభాయ్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్?ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం? ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్?ఎస్?ఎస్?ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, ఆర్?ఎస్?ఎస్? సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వం చేపట్టినప్పటి నుంచి, ఆ పార్టీ నేతల బహిరంగ ప్రసంగాలు, ప్రమాణాలు పడిపోయాయని షా అన్నారు.

**బంగాల్‌లో పరివర్తన ఖాయం**

ఇక బంగాల్‌లో ఈసారి 'పరివర్తన' (మార్పు) అనివార్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చొరబాటుదారులందరినీ, వారి దేశాలకు తిరిగి పంపిస్తామని ఆయన ప్రకటించారు. అసోంలోని పాతార్?కండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అసోం బరాక్? వ్యాలీలో కాంగ్రెస్ అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిందని, తద్వారా శ్రీభూమి, సిల్చార్?, కాచార్ జిల్లాలలో వారి ప్రాబల్యం పెరిగేలా చేసిందని ఆయన ఆరోపించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వస్తే, అక్రమ చొరబాటుదారులు ఎవ్వరూ రాష్ట్రంలో ఉండలేరని తెలిసి, కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఇక అసోంలోని 'జాతి' (సమాజం), 'మాటి' (భూమి), 'భేటీ' (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ, ప్రాంతీయ భావాలపై ఆయనకు ఉన్న అవగాహనను అమిత్? షా ప్రశ్నించారు. కరీంగంజ్? పేరును బీజేపీ శ్రీభూమిగా మార్చిందని ఆయన గుర్తు చేస్తూ, ఇటలీ మూలాలు ఉన్నవారికి ఈ పేరు మార్పు ప్రాముఖ్యత గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా కల్పించారని ఆయన పేర్కొన్నారు. కాగా, అసోం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న ఒకే దశలో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు 2026 మే 4న వెలువరించనున్నారు.

# కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఆయా రాష్ట్రాల్లో రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 5 గంటల తర్వాత మూగబోయాయి. ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. కేరళలో ఏ.ఐ.ఖీ, ఖఐఖీ పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రచార హోరు వాడివేడిగా జరిగింది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగింది.







**అసోంలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం**

అసోం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ప్రచారం ఆఖరి రోజున ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను ప్రోత్సహించిందని, రాష్ట్ర అభివృద్ధికి నిరోధకంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బహుభార్యాత్వాన్ని నిరోధించడానికి ఉమ్మడి పౌరస్మృతి-ఖజజ అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. తమ పాలనలో బాల్య వివాహాలను 84 శాతం తగ్గించామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు.

మరోవైపు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రతిపక్ష కూటమి తరపున జోరుగా ప్రచారం చేశారు. బీజేపీ ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని, సీఎం, ఆయన కుటుంబ సభ్యులు భారీ అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే మహిళలకు నగదు సాయం, ఆరోగ్య బీమా, స్థానిక ప్రజలకు భూమి హక్కులు కల్పిస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గతంలో పలు విడతలుగా జరిగిన ఎన్నికలకు భిన్నంగా, ఈసారి అసోంలో కేవలం ఒకే దశలో పోలింగ్ జరగనుంది.

**ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్న ప్రధాన పార్టీలు**

కేరళంలో ఇండియా కూటమి, ఏ.ఐ.ఖీ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నాయి. అభివృద్ధి, అవినీతి అంశాలే లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించుకున్నాయి. ఈ ఎన్నికల్లో కేరళలోని 140 స్థానాలకు 883 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.32 కోట్ల మంది పురుషులు, 1.39 కోట్ల మంది మహిళలు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. అటు దాదాపు 2.42 లక్షల మందికి పైగా విదేశీ ఓటర్లు ఉన్నారని ఈసీ తెలిపింది. కాగా, ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఏఐఖీ, ఖఐఖీ, చీణూ కూటముల మధ్య పోటీ నెలకొంది.

**పుదుచ్చేరిలో జోరుగా ప్రధాన పార్టీల ప్రచారం**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగింది. పుదుచ్చేరిలోని 30 స్థానాలకు 294 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా ఎన్డీఏ- ఇండియా కూటమికి మధ్య పోటీ నెలకొంది. పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం ప్రాంతాలలో కలిపి అసెంబ్లీలో ముప్పై సీట్లు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 9,48,977 మంది ఓటర్లు ఉండగా, అందులో 4,45,761 మంది పురుషులు, 5,03,076 మంది మహిళలు, 140 మంది ట్రాన్స్?జెండర్లు ఉన్నారు.

**మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు**

ప్రస్తుతం 5 రాష్ట్రాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహిస్తోంది. తొలి విడతలో కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న ఎన్నికలు నిర్వహించనుండగా తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. ఇక బంగాల్‌లో 2 విడతలుగా ఓటింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 23న, రెండో విడత 29న నిర్వహించనున్నారు. ఎన్నికల ఫలితాలను మే 4న వెలువడనున్నాయి.

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు

ఓట్ల తొలగింపుపై బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తర్వాత మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించిందని ఆరోపించారు. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర దినాజ్‌పూర్ వంటి గణనీయమైన మైనారిటీ జనాభా ఉన్న జిల్లాల్లో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో పేల మాదిరిగా ఏరివేస్తున్నారని మమతా ఆరోపించారు. అయితే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి పక్షాన టీఎంసీ న్యాయ పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తాము సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో దాదాపు 32 లక్షల పేర్లను ఈసీ ఓటరు జాబితాలో తిరిగి చేర్చిందని చెప్పారు. అలాగే, జాబితాలో పేర్లు లేని వారు ట్రైబ్యునల్ ఎదుట హాజరవ్వాలని సూచించారు. నాదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. అలాగే, చొరబాట్లపై కేంద్ర వైఖరిని మమతా ప్రశ్నించారు. దేశ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మమత స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం, తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సహా హక్కులను కాపాడుకునేందుకు బంగాల్ పౌరులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బంగాల్ ప్రజల గౌరవాన్ని, గుర్తింపును కాపాడే పోరాటమని అభివర్ణించారు. ఇదిలా ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం బంగాల్? ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు. అయితే, రాష్ట్రానికి సంబంధించి తుది జాబితా ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారని మమతా ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన డేటా ప్రకారం, గత ఏడాది అక్టోబర్ చివరి నాటికి గుర్తించిన 7.66 కోట్ల మంది ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే, ప్రస్తుతానికి రాష్ట్రంలో జరిగిన మొత్తం తొలగింపుల శాతం 11.85 శాతానికి పైగా ఉన్నాయి. అలాగే, ఎస్?ఐఆర్? ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన మొత్తం తొలగింపుల సంఖ్య 90.83 లక్షలకు పైగా ఉంది. పరిశీలనలో ఉన్న 60.06 లక్షల మంది ఓటర్లలో దాదాపు 27.16 లక్షల మందిని జాబితా నుంచి తొలగించినట్లు ఈసీ గణాంకాలు వెల్లడించాయి.

మరోవైపు, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలో అత్యధిక తొలగింపులు నమోదైనట్లు గణాంకాలు తెలిపాయి. ఈ జిల్లాలో న్యాయపరమైన పరిశీలనలో ఉన్న 11.01 లక్షల పేర్లలో 4.55 లక్షలకు పైగా పేర్లను జాబితా నుంచి తొలగించారు. దీనితో ఆ జిల్లాలో పరిశీలనలో ఉన్న ఓటర్ల తొలగింపు శాతం సుమారు 41.33 శాతానికి చేరింది. అలాగే, బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న ఉత్తర 24 పరగణాల జిల్లాలో కూడా గణనీయమైన తొలగింపులు నమోదయ్యాయి. ఇక్కడ పరిశీలనలో ఉన్న 5.91 లక్షల మంది ఓటర్లలో 3.25 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. అలాగే మాల్దా జిల్లాలో న్యాయపరమైన సమీక్షలో ఉన్న 8.28 లక్షల మంది ఓటర్లలో 2.39 లక్షలకు పైగా ఓటర్లను జాబితా నుండి తొలగించారు. అలాగే, న్యాయపరమైన పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలో తొలగింపుల సంఖ్య దాదాపు 2.23 లక్షలు, తూర్పు బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాదియా జిల్లాలో 2.98 లక్షలుగా నమోదైనట్లు ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చెందిన భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న కోల్‌కతా సౌత్‌లో 28,000 మందికి పైగా ఓటర్లను తొలగించారు. కోల్‌కతా నార్త్‌లో పరిశీలనలో ఉన్న సుమారు 39,000 మంది ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. కాగా, బంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలకు గానూ రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరగనుంది.

## మతవిశ్వాసం న్యాయ సమీక్షకు అతీతం

శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం సమర్థించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసానికి సంబంధించినదని పేర్కొంది. ఈ ఆంక్షలు మత స్వయం ప్రతిపత్తి పరిధిలోకి వస్తాయని, న్యాయ సమీక్ష పరిధికి అతీతమైనవని స్పష్టం చేసింది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళ ప్రవేశంపై కేంద్రం వైఖరిని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలియజేశారు. "మనం అన్ని మత విశ్వాసాలను గౌరవించాలి. ప్రతీ విషయం గౌరవానికి లేదా శారీరక స్వేచ్ఛకు సంబంధించినది కాదు. నేను ఒక గురుద్వారాకు వెళ్లినప్పుడు నా తలపై ఒక వస్త్రాన్ని కట్టుకుంటాను. అప్పుడు నేను నా గౌరవం, హక్కులు, ఇష్టాలకు భంగం కలిగిందని అనలేను" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనానికి తుషార్ మెహతా వెల్లడించారు. "నరబలి ఒక మతపరమైన ఆచారమని ఎవరైనా వాదించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద కోర్టును ఆశ్రయిస్తే అది మతపరమైన సంప్రదాయమా లేదా ఆవశ్యకమైన ఆచారామా అని కోర్టు పరిశీలించాల్సిన అవసరం లేదు. ప్రజా భద్రత, నైతికతను నేరుగా ఉల్లంఘిస్తుందనే కారణంతో ఆ పిటిషన్‌ను నేరుగా తిరస్కరించవచ్చు. రాజ్యాంగం మత స్వేచ్ఛను పరిరక్షిస్తుంది. ఎందుకంటే మతాల్లో మెజారిటీ ప్రజల అభిరుచికి సంబంధించిన లౌకిక ప్రమాణాలను సంతృప్తిపరచని నమ్మకాలు, ఆచారాలు, ఆరాధనా రూపాలు ఉండొచ్చు. రాజ్యాంగంలో రాజ్యాంగ నైతికత గురించి కచ్చితంగా నిర్వచించలేదు. మతపరమైన విషయాలు, పవిత్ర గ్రంథాలు, శాస్త్రాలు, గ్రంథాలు మొదలైన వాటిపై న్యాయస్థానానికి పూర్తి అవగాహన ఉండకపోవచ్చు. ప్రతి మతానికి దాని విభిన్న విభాగాలు ఉన్నాయి. ప్రతి విభాగానికి వారి సొంత విశ్వాసంపై నమ్మకం ఉంది" అని తుషార్ మెహతా స్పష్టం చేశారు. అన్ని వయసుల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతిస్తూ 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్షించాలని తుషార్ మెహతా కోరారు. గుడిలోకి మహిళల ప్రవేశంపై నిషేధం అంటరానితనానికి సమానమని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 17ను ఉల్లంఘిస్తుందని అప్పట్లో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఈ విషయంపై తనకు చాలా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఆంక్షలు కేవలం వయసు ఆధారంగా మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని పూర్తిగా బహిష్కరించలేదని చెప్పారు. మహిళా దేవతలకు నమస్కరించే ఏకైక సంస్కృతి మనదేనని అన్నారు.

## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు

ఎప్పుడూ హుందాగా వ్యవహరించే కేరళ సీఎం విజయన్, తాజాగా తెలంగాణ సీఎం రేవంత్‌పై ఘాటుగా స్పందించారు. ఒకరకంగా చెప్పాలంటే రేవంత్ రెడ్డిని కించపరిచేలా ఉండే మలయాళ పదాలను ఉపయోగించడం కేరళ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఇటీవలే రేవంత్ చేసిన కామెంట్స్ తనను వ్యక్తిగతంగా, రాజకీయంగా కించపరిచేలా ఉన్నాయని భావించిన విజయన్ ఈ మేరకు తీవ్రస్థాయిలో స్పందించినట్లు తెలుస్తోంది. మంగళవారం రోజు కేరళలోని కన్నూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో విజయన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, తనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను కేరళ ముఖ్యమంత్రి తప్పుపట్టారు. మలయాళం భాషలోని పరుష పదజాలంతో సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి లాంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రేవంత్ ప్రసంగాల్లో ఇంతటి దారుణమైన భాషను ఉపయోగించొచ్చా అంటూ విజయన్ ఫైర్ అయ్యారు. సీఎం స్థాయి పదవికి తగిన ప్రమాణాలను రేవంత్ పాటిస్తున్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కేరళ ఎన్నికల చివరి దశ ప్రచార కార్యక్రమాల హడావిడి కారణంగా రేవంత్ వ్యాఖ్యలపై స్పందించేందుకు తనకు సరిపడా సమయం లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన అన్ని వ్యాఖ్యలపై త్వరలోనే సరైన సమయంలో స్పందిస్తానని విజయన్ వెల్లడించారు. ఒక ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన కనీస మర్యాదను ఇచ్చారా లేదా అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలని రేవంత్‌కు ఆయన సూచించారు. 'దశ మోనే రేవంత' అనేది మలయాళం భాషలో వ్యంగ్య విమర్శలకు ప్రయోగించే పదం. ఇటీవలే 'నీ పో మోనే విజయ' (నీ పని అయిపోయింది. ఇక వెళ్లు విజయన్) అని సీఎం రేవంత్ విమర్శించారు. దీనికి ఇప్పుడు విజయన్ పరుష పదజాలంతో కౌంటర్ ఇచ్చారు. కేరళ ప్రజలంతా మళ్లీ సీపీఎం సారధ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని సీఎం విజయన్ అన్నారు. 2021 ఎన్నికల నాటి కంటే ఎక్కువ అసెంబ్లీ సీట్లతో ఈసారి అధికారంలోకి వస్తామని విశ్వాసం వెలిబుచ్చారు. అన్నిచోట్లా కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమికి ప్రజా తిరస్కరణే ఎదురవుతోందని ఆయన పేర్కొన్నారు.

# స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు



ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాల నివారణకు ఇకపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాల కారణాలను విశ్లేషించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. చట్టాలను అడ్డం పెట్టుకుని తప్పులు చేసే ప్రైవేటు ట్రావెల్స్?పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా రవాణా బస్సుల్లో ప్రమాదాల నివారణపై హోంమంత్రి వంగలపూడి అనిత, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.రవాణా, పోలీస్, ఫైర్?సేఫ్టీ అధికారులతో సమావేశమై బస్సుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు మార్గనిర్దేశం చేశారు. స్లీపర్ బస్సుల వల్లే ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో స్లీపర్ బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే తప్పకుండా స్లీపర్ బస్సులను రద్దు చేస్తామని అన్నారు. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించామని, త్వరలో టెండర్లు పిలువనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**ఇతర రాష్ట్ర వాహనాలే ఎక్కువ**

కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చితే రాష్ట్రంలో టాక్సేషన్ ఎక్కువగా ఉందని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వాహనాలు ఎక్కువగా తిరుగుతున్నాయన్నారు. త్వరలో రాష్ట్రంలో తిరిగే బస్సుల్లో సీట్లపై విధించే పన్నును తగ్గించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 300 కిలోమీటర్ల పైనా నడిచే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లను తప్పక నియమించేలా చర్యలు ఉంటాయన్నారు. బస్సులు కచ్చితంగా నిర్ణీత సమయవేళలు పాటించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. బస్సులు సమయ పాలన పాటించకుండా అతివేగంగా వెళ్తే అలాంటి వాటిని నగర శివారులోని నిలిపివేసేలా చర్యలు చేపడతామన్నారు. కర్నూలు, మార్కాపురం, మారేడుమిల్లిలో ట్రావెల్స్? ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని మంత్రి రాం ప్రసాద్? రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

"ఇటీవల కాలంలో ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాలు ఎక్కువయ్యాయి. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయో కారణాలను మొదట తెలుసుకొని అనంతరం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే స్లీపర్? బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాశాం. అవసరమైనప్పుడు వాటిని రద్దు చేస్తాం. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించాం. త్వరలో టెండర్లు పిలుస్తాం".
– మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి

ప్రైవేట్ ట్రావెల్స్ ప్రమాదాలు : గత నెల మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ఒక ప్రైవేట్? బస్సు లారీని ఢీకొని దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంతో 14 మంది ప్రాణాలను కోల్పోయారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. సెల్ఫ్ మోటార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ట్రావెల్స్ బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం నుంచి అందరూ క్షేమంగా బయటపడ్డారు. గత డిసెంబర్?లో చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రైవేట్? బస్సు అదుపుతప్పి కొండ అంచులో ఎత్తుగా ఉన్న ప్రాంతాన్ని ఢీకొట్టి రోడ్డు పక్కనున్న లోయ వైపు దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది దుర్మరణం చెందారు. ఇలా ఎన్నో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటన్నిటి దృష్ట్యా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

# ఆగమ్యగోచరంగా ఆర్థిక భవిష్యత్తు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాగ్ వెల్లడించిన గణాంకాలు కేవలం అంకెలు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు హెచ్చరికలు అని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదాయ వ్యయాల మధ్య సమతుల్యత పాటించడంలో విఫలమవడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం తాత్కాలిక అవసరాల కోసమే ప్రాధాన్యత ఇస్తోందని. తెచ్చిన అప్పుల్లో సింహభాగం అనుత్పాదక వ్యయానికే ఖర్చు చేస్తూ, సంపద సృష్టిని పూర్తిగా గాలికొదిలేయడం రాష్ట్ర ఆర్థిక పునాదులను బలహీనపరుస్తోందని అంటున్నారు. ఏ రాష్ట్రానికైనా ఆర్థిక స్థిరత్వం రావాలంటే తెచ్చిన అప్పులను ఆస్తుల కల్పన కోసం వినియోగించాలి. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే భవిష్యత్తులో కొత్త ఆదాయ వనరులు పుట్టుకొస్తాయి. కానీ ఏపీ ప్రభుత్వం తెచ్చిన అప్పుల్లో కేవలం 24 శాతం మాత్రమే ఇలాంటి అభివృద్ధి పనులకు వెచ్చిస్తోంది. మిగిలిన 75 శాతం పైగా నిధులు కేవలం పాత అప్పుల వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. దీనివల్ల రాష్ట్రం అప్పు తెచ్చి పాత అప్పు కట్టే ప్రమాదకరమైన డెట్ ట్రాప్ లో చిక్కుకుంటోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ లోపించడం వల్ల రెవెన్యూ లోటు గణనీయంగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య బాధ్యత , బడ్జెట్ నిర్వహణ చట్టం నిర్దేశించిన 2.7 శాతం లక్ష్యాన్ని దాటి రెవెన్యూ లోటు 3.75 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఆదాయాన్ని సమకూర్చుకోలేక నిరంతరం రుణాల వైపు మొగ్గు చూపుతోంది. గత రెండేళ్లలోనే సుమారు 3.20 లక్షల కోట్ల రూపాయల కొత్త అప్పులు చేయడం ద్వారా రాష్ట్రం గత ఐదేళ్ల అప్పుల రికార్డులను సమం చేసింది. ఇది ఖజానాపై మోయలేని భారాన్ని పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన రోజువారీ ఖర్చుల కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న ఓవర్‌డ్రాఫ్ట్ మరియు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపైనే పూర్తిగా ఆధారపడుతోంది. 2024-25 సంవత్సరంలో కేవలం ఎనిమిది రోజులు తప్ప, మిగిలిన అన్ని రోజులు ప్రభుత్వం అడ్వాన్సుల ద్వారానే నిధులను సేకరించింది. ఏడాది కాలంలో సుమారు 1.72 లక్షల కోట్ల రూపాయలను ఈ రూపంలో తీసుకోవడం ఆర్థిక సంక్షోభ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇలా తీసుకున్న నిధులకు అదనంగా వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల రాష్ట్రం అప్పుల చక్రబంధంలో చిక్కుకుంటోంది.సంపద సృష్టి విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం రాబోయే తరాలపై మోయలేని భారాన్ని మోపుతోందని అంటున్నారు. సొంత పన్ను ఆదాయం పెంచుకునే దిశగా పారిశ్రామికీకరణ , వాణిజ్య అభివృద్ధిపై దృష్టి సారించకుండా, కేవలం అప్పుల మీద అప్పులు చేసుకుంటూ పోవడం ఆత్మాహుతి సదృశమే అవుతుంది. ద్రవ్యలోటు కేంద్రం విధించిన 4 శాతం పరిమితిని దాటి 5.1 శాతానికి చేరడం అంటే, రాష్ట్రం తన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కోల్పోవడానికి సిద్ధపడటమేనని చెబుతున్నారు. ప్రభుత్వం కేవలం సంక్షేమ మంత్రాన్నే నమ్ము కోకుండా, సంపద సృష్టించే మార్గాల వైపు అడుగులు వేయాలి. ఆదాయం లేని ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తుందని.. అనుత్పాదక వ్యయాన్ని కఠినంగా తగ్గించుకుని, పెట్టుబడి వ్యయాన్ని పెంచినప్పుడే రాష్ట్రం గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# రీ ఎంట్రీకి విజయసాయిరెడ్డి...



**నెల్లూరు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా రాజధాని ప్రతిపాదన విషయంలో జగన్ చుట్టూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటివరకు ఆ పార్టీకి టిడిపి, జనసేన బలమైన ప్రత్యర్థులుగా ఉన్నారు. కానీ ఆ జాబితాలో ఇప్పుడు చాలా పార్టీలు వచ్చి చేరుతున్నాయి. చివరకు ఇప్పటివరకు స్నేహంగా వ్యవహరించిన గులాబీ పార్టీ సైతం రూటు మార్చుకున్నట్టు కనిపిస్తోంది. అమరావతి రాజధాని విషయంలో పక్కన ఉన్న తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రతికూలత వస్తోంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లు పై చర్చ జరిగిన సమయంలో కాంగ్రెస్ సభ్యురాలు రేణుకా చౌదరి మాటలు చూస్తే మాత్రం జగన్ పై వ్యతిరేకత ఎలా ఉందో అర్థమవుతుంది. మరోవైపు అది చాలదన్నట్టు జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదనను సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసేవారు సైతం దిక్కుమాలిన సలహా అంటూ విరుచుకుపడుతున్నారు. మావిగన్ ప్రతిపాదన అనేది జగన్మోహన్ రెడ్డి సొంత నిర్ణయం అని సజ్జల లాంటి వారు మీడియా ముందుకు వచ్చి చెప్తున్నారు.అయితే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి నిర్ణయం ఫైనల్ అన్నట్టు ఉండేది. జగన్ పై ఈగ వాలితే అంతా పడిపోయేవారు. కానీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చించే క్రమంలో జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నాయి వివిధ పార్టీలు. కానీ కనీసం కౌంటర్ ఇవ్వలేకపోయారు ఆ పార్టీ నేతలు. నిండు రాజ్యసభలో జగన్మోహన్ రెడ్డి పై కాంగ్రెస్ ఎంపీలు విరుచుకుపడితే ఏం చేస్తున్నట్టు అని ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఇదేనా మీ సమర్థత అంటూ ప్రశ్నించడం ప్రారంభించారు. ఇక్కడ విజయసాయిరెడ్డి రెండు రకాల లక్ష్యాలను నెరవేర్చుకున్నారు. ఒకటి తనలాంటి వాడు జగన్ వెంట లేకపోవడం లోటు అని సంకేతాలు పంపాడు. కేంద్ర రాజకీయాల్లో వైసీపీకి అత్యవసరంగా ఒక నేత అవసరం అని గుర్తు చేశారు.మరోవైపు కూటమికి వ్యతిరేకంగా ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పించడం ఎంత ముఖ్యమో.. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయడం అంతే ముఖ్యం అని హెచ్చరిస్తూ స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు. కొత్త రాజధాని ప్రతిపాదన కంటే రైతుల సమస్యలపై వైసీపీ పోరాడితే బాగుంటుందని సూచనలు ఇచ్చారు. అయితే ఇప్పటికీ తాను కూటమికి వ్యతిరేకమని.. అవసరం అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని సంకేతాలు పంపగలరు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన ఆయన తరువాతే ఎందుకో రాజకీయాలు మాట్లాడుతూ వచ్చారు. రాజకీయాలు చేయాలని ఉందని చెప్పుకొచ్చారు. బిజెపిలోకి వెళ్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ కూటమి నుంచి అభ్యంతరాలు రావడంతో ఆయన డిఫెన్స్ లో పడిపోయారు. అందుకే జగన్ ఒప్పుకుంటే తిరిగి వైసీపీలో చేరుతానని సంకేతాలు పంపుతున్నారు. కానీ జగన్ అందుకు ఒప్పుకుంటారో? లేదో? చూడాలి.

## లోకం మాధవి తీరు అంతంతే

**విజయనగరం :** నెలిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పై టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెలిమర్ల స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. లోకం మాధవి జనసేనలో నే కాదు.. ఏపీలోని మహిళ ఎమ్మెల్యేల్లో అత్యంత ధనవంతుల్లో ఒకరు. ఆమె ఆస్తులు వందల కోట్లు ఉంటాయి. గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన లోకం మాధవి గెలుపొందారు. అయితే జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక టీడీపీ నాయకత్వంతో ఆమెకు కుదరడం లేదు. అనేక విషయాల్లో లోకం మాధవికి, టీడీపీ స్థానిక నేతలకు మధ్య పొసగడం లేదు.లోకం మాధవి తమను పట్టించుకోవడం లేదని టీడీపీ నేతలు ఇప్పటికే పలు సార్లు తమ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టు పనులు, నామినేటెడ్ పోస్టుల విషయంలో టీడీపీ నేతలను పట్టించుకోవడం లేదన్నది వారి ప్రధాన ఆరోపణ. అలాగే సంక్షేమ పథకాలు, పనుల ప్రారంభోత్సవాల్లోనూ తమకు ఆహ్వానం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా లోకం మాధవి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తాము గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడి గెలిపించిన సంగతిని మర్చిపోతే ఎలా అని ?డీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే భర్త వ్యవహార శైలి కూడా తమకు ఇబ్బందికరంగా మారిందని లోకం మాధవి చెప్పారు. లోకం మాధవి మాత్రం తనకు టీడీపీ నేతలు సహకరించడం లేదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వారు పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తునారని, అధికారులతో మాట్లాడుకుంటూ తనకు సమాచారం ఇవ్వకుండా పనులు చక్కబెట్టుకుంటున్నారని లోకం మాధవి ఆరోపి?తున్నారు. లోకం మాధవి హాజరయ్యే సమావేశాలకు నెలిమర్ల టీడీపీ నేతలు హాజరు కావడం లేదు. దీంతో నెలిమర్ల కూటమి పరా?టీల మధ్య విభేదాలు మరింత ముదిరినట్లియింది. ఇరు పార్టీల నాయకత్వం దీనిపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారాలోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ , సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు. దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. 16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.60 లక్షల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకు గానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి

-మొదటిపేజీ తరువాయి

ముందు వరుసలో ఉండటానికి మనకు సమృద్ధిగా ఉన్న నీటి వనరులే కారణం. అలాంటి నీటిని సంరక్షించుకునే పెద్ద సవాల్ ఇప్పుడు మన ముందుంది. ఉపరితల జలాలను జాగ్రత్తగా కాపాడుకోవడం, రానురాను తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి. భవిష్యత్తును సుందరంగా నిర్మించుకోవాలంటే ప్రతి నీటి చుక్క ఎంత విలువైందో తెలుసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే నీటి సంరక్షణ చర్యలు, వథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వథాను అడ్డుకోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుంది. ప్రకతిలో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందనేది భారతీయ సంస్కతికి మూలం. ప్రకతిని కాపాడుకుంటే, ప్రకతి మనకు మంచి చేస్తుంది. జీవితాన్ని, ప్రకతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రకతి ఇచ్చిన నీటి వనరులను ఉపయోగించుకోవడంలో జాగ్రత్త వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ , కాలుష్య నియంత్రణమండలి ఛైర్మన్ డా.పి కష్ణయ్య, ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాల రాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ భవనాల వినియోగంపై సబ్ కమిటీ నివేదిక సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలపై చర్చించిన మంత్రులు, తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదికను సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి.

**సంస్థలకు అవకాశం:**

రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం హిల్ టాప్ పైన 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు మొత్తంగా 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉన్నట్లు కమిటీ గుర్తించింది. అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న దానిపై కమిటీ ఆలోచన చేసింది. ఈ భవనాల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా ముందుకు వచ్చే సంస్థలకు కూడా అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేష్ తెలిపారు. 'రుషికొండ పైన ఉన్న భవనాలను ఏ విధంగా వినియోగించాలి, అదనంగా ఏఏ నిర్మాణాలు చేపట్టాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం. మొత్తం భవనాల వివరాలు, వాటిని ఎలా వినియోగిస్తే బాగుంటుంది అనే అంశాలపై నివేదిక ఇప్పటికే సిద్ధంగా ఉంది. దాని ప్రకారం ప్రజల సందర్శనానికి అందుబాటులో ఉంచడమా, ఆసక్తి చూపుతున్న పలు సంస్థలకు ఇవ్వడమా అనేది ఇంకా తేల్చాల్సి ఉంది.' –కందుల దుర్గేష్?, పర్యాటక శాఖ మంత్రి

## గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ –2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది.ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతి బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. ఈ బిల్లును పరిశీలించిన అనంతరం.. న్యాయ నిపుణులతో సంప్రదింపుల తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ 2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 2, 2024 నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు.ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లును కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా.. ఉభయసభలు ఆమోదం తెలిపాయి. సుమారు ఐదు గంటలు లోక్‌సభ, రాజ్యసభల్లో అమరావతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండానే అమరావతికి బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలు ఆమోదం తెలిపాయి. దీంతో లోక్‌సభ సచివాలయం అమరావతి బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపించగా.. రాష్ట్రపతి సోమవారం రోజున అమరావతి బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. దీంతో అమరావతి బిల్లు చట్టరూపం దాల్చింది.

## రాజమండ్రిలో భారీ ఈవెంట్

**రాజమండ్రి :** ఆంధ్రుల సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం ప్రపంచ స్థాయి భారీ ఈవెంట్ కు వెల్కమ్ చెబుతోంది. ఈ బోట్ రేసింగ్ లాంచ్ ఈవెంట్ రాజమండ్రి లో జరుగుతుంది. మే నెలలో మూడు రోజుల పాటు గోదావరి లో ఈ బోట్ రేసింగ్ జరగబోతోంది. డ్రాగన్ బోట్ లీగ్ పేరుతో జరిగే బోట్ రేసింగ్ ఈవెంట్ ఇండియా లో జరగడం ఇదే తొలిసారి. ఏకంగా 25 దేశాల నుండి 1200మందికి పైగా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ అనేది చైనా ప్రాచీన పడవ పోటీల క్రీడ. లయ బద్ధంగా మూగే డప్పు శబ్దాల కనుగుణంగా వేగంగా వెళ్లే పడవ పోటీలు ఇవి. మనదేశం లోనూ కేరళ, ఆత్రేయపురం ప్రాంతాల్లో ఇలాంటి పోటీలే జరుగుతూ ఉన్నా ఇంత భారీ స్థాయిలో మనదేశం లో జరగడం మాత్రం ఇదే తొలిసారి.రాజమండ్రిని సాంస్కృతికపరంగా ఇప్పటికే ఆంధ్రులు రాజధానిగా భావిస్తారు. దానిని టూరిజం ఈవెంట్ల పరంగా కూడా పూర్తిస్థాయిలో డెవలప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ లో చాలా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి పనులు కూడా చేస్తున్నారు. వాటికి డ్రాగన్ బోట్ రేసింగ్ లాంటి ఈవెంట్లు మరింత సహాయం చేస్తాయని నిర్వాహకులు చెప్తున్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# సమాన ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు... ఇదే రెడ్ క్రాస్ సొసైటీ లక్ష్యం.

.... మారెమ్మ ఆలయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

.... పాల్గొని ప్రారంభించిన... జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, సినీ నిర్మాత జిఎం సురేష్.

గోరంట్ల ఏప్రిల్ 7 సీమ వార్త.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా మంగళవారం గుమ్మయగారిపల్లి మారెమ్మ దేవాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ మెడికల్ క్యాంపుకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 120 మంది వృద్ధులు మరియు గ్రామ ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. క్యాంపులో వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ జి.ఎం. సురేష్ మాట్లాడుతూ, ఈ సంవత్సరపు సందేశం "సమాన ఆరోగ్యం -- ప్రతి ఒక్కరి హక్కు" అని పేర్కొన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, కుటుంబం, గ్రామం, సమాజం ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మంచి ఆరోగ్య




అలవాట్లను అలవరచుకుని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ భక్తవత్సలం మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటిస్తూ, ఆర్గానిక్ ఆహారాన్ని వినియోగించాలని, బయట ఆహారాన్ని తగ్గించి ఇంటి వంటకాలను తీసుకోవాలని సూచించారు. మారెమ్మ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ దేవరాజ్ స్వామి మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సంస్థకు కృతజ్ఞతలు



తెలియజేస్తూ, ఇలాంటి క్యాంపులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, అందరూ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి జి.బి. విశ్వనాథ్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రవర్తి పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. అలాగే రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ , జీవిత సభ్యురాలు సాయి దర్శిని మేడం, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ విధంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ఉచిత మెడికల్ క్యాంపు ప్రజలకు ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# సమగ్ర ఎరువుల యాజమాన్యంపై 15 రోజుల శిక్షణ కార్యక్రమం

--కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహణ

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 7 సీమవార్త:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల యాజమాన్యంపై 15 రోజులపాటు సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖతో పాటు సమేతి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ శిక్షణ ముఖ్యంగా అనంతపురం, చిత్తూరు, నంద్యాల జిల్లాలకు చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులు మరియు సిబ్బందికి అందిస్తు న్నారు. ప్రస్తుతం ఎరువుల కొరత సమస్యను అధిగమించడం, ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో భాగంగా రైతులు మరియు ఎరువుల డీలర్లు పంటలకు అవసరమైన ఎరువులను ఎంత మోతాదులో ఉపయోగించాలి, రసాయనిక ఎరువు లకు ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, సూక్ష్మ పోషకాల వినియోగం వంటి అంశాలపై సాంకేతిక అవగాహన కల్పిస్తున్నారు. అధిక రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి సారాన్ని కోల్పోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించే విధానాలను కూడా వివరించారు. ప్రాథమిక సహకార సంఘాల సిబ్బందికి ఈ శిక్షణ ఇవ్వడం ద్వారా వారు రైతులకు సరైన మార్గదర్శకత్వం అందించి, ఎరువుల వినియోగాన్ని తగ్గించి సాగు ఖర్చులను తగ్గించేందుకు సహాయ పడతారని నిర్వాహకులు పేర్కొన్నారు. వ్యవసాయ ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మరియు కృషి విజ్ఞాన కేంద్రం నిపుణుల సహకారంతో ఈ



శిక్షణ కొనసాగుతోంది. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్. చంద్రాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ 15 రోజుల శిక్షణ ద్వారా రైతులు అందుబాటులో ఉన్న జీవ ఎరువులు, సేంద్రియ వనరులను సమర్థంగా వినియోగించడం నేర్చుకుని భవిష్యత్తులో ఎరువుల సమస్యలను అధిగమించగలరని డాక్టర్ చంద్రాయుడు తెలిపారు.

## గోరంట్ల సొసైటీ.... ఖాతాదారుని ఫ్యామిలీకి ఇన్సూరెన్స్ మంజూరు.

....రూ, 2 లక్షల జనతా ఇన్సూరెన్స్ చెక్కు ను అందజేసిన... సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు.

గోరంట్ల ఏప్రిల్ 7 సీమ వార్త



గోరంట్ల మండలం గోరంట్ల సహకా సంఘములో సీకేసీసీ లోన్ ఖాతాదారుడు .చౌరెడ్డి 2025 డిసెంబర్ 31న రోడ్డు యాక్సిడెంట్ చనిపోవడం జరిగింది కావున వారికీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా ఇన్సూరెన్స్లో రూ, 2 లక్షల విలువైన చెక్కును సొసైటీ కి వచ్చిన నేపథ్యంలో మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సంఘం ప్రెసిడెంట్ చింతా గోపాలరెడ్డి మరియు డైరెక్టర్లు పూల గంగాధర్, నబిరసూల్ చేతుల మీదుగా బాధితులకు చెక్కును అందజేశారు. ఇందులో భాగంగా నారాయణ మూర్తి మరియు ఏ డి సి సి బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్ మరియు అసిస్టెంట్ మేనేజర్ అయిన గోవిందరెడ్డి మరియు యశోద, నితిన్ మరియు సొసైటీ సీఈవో జగన్మోహన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. చౌరెడ్డి భార్య అయిన అనంతమ్మ కు చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ.



**పుట్టపర్తి ఏప్రిల్ 7 సీమ వార్త.:**ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పుట్టపర్తి డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. పుట్టపర్తి శాంతి గ్రామం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం వద్ద డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఫిరోజ బేగం ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం నుండి ప్రశాంతి గ్రామం వై జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ ర్యాలీలో, అందరూ ఆరోగ్యం కలిగి ఉందాం. ఆరోగ్యం కోసం కలిసి పనిచేద్దామని నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ ఫిరోజా బేగం మాట్లాడుతూ ఈ ఏడాది విజ్ఞానానికి అండగా నిలుద్దామని ఆరోగ్యం కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్య అలవాట్లు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎమ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ ,డీ ఈ ఎం వో సుబ్రహ్మణ్యం, డి పి హెచ్ ఓ ఎన్ ,వీరమ్మ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాగేంద్ర , బాబా ఫక్రుద్దీన్ ,సిహెచ్ఓ శివరాం, ఎంత సూపర్వైజర్లు, జిల్లా కార్యాలయ సిబ్బంది, ఎంఎల్ హెచ్పీలు, ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కరికెర గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**అమరాపురం ఏప్రిల్ 7సీమవార్త:** సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గుడిబండ మండలంలో మంగళవారం కరికెర గ్రామాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయక్షేత్రాలలోవ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ప్రకృతి వ్యవసాయ ఎమ్. టి. రమేష్‌తో కలిసి సిటీ మరియు ఐఓ లక్ష్మణ్ నాయక్ఏటిఎం-ఏ-గ్రేడ్ ,పిఎండిఎస్ స్థానిక రైతు లక్ష్మమ్మ అమలు చేస్తున్న ఏ. టి. ఎం. మోడల్ వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు. అలాగే ఏ-గ్రేడ్ వక్క తోటను సందర్శించిన కలెక్టర్ గారు, పి. ఎం. డి.ఎస్.(ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) విధానంలో రైతు పాటిస్తున్న నాణ్యమైన సాగు పద్ధతులను ప్రశంసించారు. పలు పంటలను కలిపి సాగు చేయడం ద్వారా భూమి సారాన్ని పెంపొందించడంతో పాటు రైతుల ఆదాయాన్ని కూడా మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గంలో చేపట్టిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పట్ల కలెక్టర్ మరియు అధికారులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. డి. ఎ. నరసయ్య,ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది, ఫారం ఇూవీ రామన్న, ఎప్,పి,ఓ,సీ.దేవరాజు, జనరల్ సిసిరామం జినేయులు మరియు గుడిబండ ఇన్‌చార్జ్ ఎటిఎం సురేష్ పాల్గొన్నారు.

## తవలం పరస తీరుణాలుకు టెండర్లు ఆహ్వానం.....



**తనకల్లు, ఏప్రిల్ 7 సీమవార్త న్యూస్...** : శ్రీ సత్య సాయి జిల్లా, తనకల్లు మండల పరిలోని తవలం లో వెలసియున్న స్వయంభు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో అనాదిగా జరుగుతున్న ఎద్దుల పరుష మరియు బ్రహ్మోత్సవాలు నిర్వహించుటకు 9-4-2026 తేదీ గురువారం మధ్యాహ్నం 3-00 గంటలకు వేలంపాట నిర్వహించుటకు ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ, తవలం గ్రామ పెద్దలు,ప్రజలు కలసి తీర్మానించడం జరిగింది. కావున యావన్మంది ప్రజలు పాల్గొని ఆసక్తి కలవారు 1000/- రూపాయలు ధరావత్తు రుసుము చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెనని తెలియజేయడమైనది

ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటి, తవలం, తనకల్లు మండలం.

## అర్జీదారులకు జవాబుదారిగా న్యాయం జరిగేలా ఉండాలి.. ఇంచార్జ్ ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి.



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 07 సీమవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ క్లినిక్ లో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించే దిశలో పారదర్శకతో కూడిన న్యాయం జరిగేలా కృషి చేయాలని ఇన్చార్జ్ ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయమును వారు ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరంకార్యాలయంలో నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన పి జి ఆర్ ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించి, అందిన వినతులను సమయానికి పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వినతులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం, సిబ్బంది పనితీరు, ప్రజలతో వ్యవహరించే తీరు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వినతుల పరిష్కారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలనీ, తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలో రికార్డు గది నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, దస్త్రాల భద్రత వంటి అంశాలను కూడా పరిశీలించారు. అన్ని రికార్డులను క్రమబద్ధంగా, సమయానుకూలంగా నవీకరించాలని తెలిపారు. రైతుల నుండి గాని ప్రజల నుండి గాని ఏమైనా ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు.. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ





**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 07 సీమవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది,




ఐఎంఏ డాక్టర్ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యుడు రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న జీవనశైలి వ్యాధులైన ఉబకాయము, చక్కెర వ్యాధి, అధిక రక్తపోటు, ప్రాణాలను కదిలిస్తున్న క్యాన్సర్ వ్యాధి యొక్క నివారణ, చికిత్సలను గూర్చి చర్చించడం, వివరించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య అవగాహనలో భాగంగా చక్కెర వ్యాధి అధిక రక్తపోటు కలవారికి కంటి రెటీనా పరీక్షల ద్వారా కంటి చూపును కాపాడుకొనుట గూర్చికూడా తెలుపుతూ కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్, అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారావు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వాసుదేవరెడ్డి, పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**సోమందేపల్లి ఏప్రిల్ 7 సీమ వార్త :** మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఓంకార్ ఆధ్వర్యంలో ఆరోగ్యంగా కలిసి గట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం వ్యాయామం యోగా వంటివి తప్పక చేయాలని, మంచి ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకోవాలని తెలిపారు. మద్యపానం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆయేషా తస్నీమ్, అశ్విని కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర, పార్వతి, సిహెచ్ ఓలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881